సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 6 మే 2024 పేజీలు 9

# పద్మారావుకి పట్టం కడతాం

- సనత్ నగర్ ఓటర్లు -తొలిసారిగా పద్మారావుని బిఆర్ఎస్ పార్టీ ఎంపీగా గెలిపించుకుందాం - తలసాని శ్రీనివాస్ యాదవ్





డివ్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్: పార్లమెంట్ లో ప్రజల గొంతుకగా నిలిచేందుకే తనకు మద్దతు తెలపాలని సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ఓటర్లకు పిలువునిచ్చారు. ఆదివారం సనత్ నగర్ శాసనసభ్యుడు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇతర నేతలతో కలిసి రాంగోపాల్ పెట్, నల్లగుట్ట, కాచి బౌలి, గైదన్ భాగ్ తదితర బస్తీల్లో పద్మారావు గౌడ్ విస్తృాఎతంగా పర్యటించారు. పద్మారావు నగర్ లో పార్టీ ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని ప్రారంభించారు. పద్మారావు గౌడ్ పర్యటనకు ప్రజలు అనూహ్య స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి తమ పర్యటనలకు మంచి స్పందన లభించిందని తెలిపారు. తమ విజయం ఖాయంగా మారిందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు శ్రమించి పోలింగ్ శాతం పెంచుకుంటే తమ ఆధిక్యత పెరుగుతుందని అన్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని తొలిసారిగా బీ.ఆర్.ఎస్. పార్టీ కైవసం చేసుకోనుందని అన్నారు.

# మోదీ నేతృత్వంలోని బిజెపిని ఆశీర్వదించండి

- ఒక్క అవినీతి ఆరోపణ లేని ఏకైక ప్రధాని నరేంద్ర మోడీ
- కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షల కోట్ల స్కామ్ లు జరిగాయి
- ముస్లింలు కూడా తమకు సహకరిస్తున్నారు
- ప్రపంచం ముందు పాకిస్తాన్ ని దోషిగా నిలబెట్టాం
- తెలంగాణకు రూ 9 లక్షల కోట్లు ఇస్తే ముఖ్యమంత్రి గాడిద గుడ్డు ఇచ్చిందనటం సిగ్గుచేటు.
- తెలంగాణలో 1.02 లక్షల కోట్లతో రహదారులు నిర్మించాం.
- ప్రధాని మోదీ తన కంఠంలో ప్రాణం ఉండగా రిజర్వేషన్లు తొలగించనని హామీ ఇచ్చాడు.

కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిష్న్ రెడ్డి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్: ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేని ఏకైక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని, మోడీ నేతృాఎత్వంలోని బిజెపిని ఆశీర్వదించాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యు డు కిష్న్ రెడ్డి అన్నారు. మిగతా 2లో

# కర్మన్ ఘాట్‌లో కేటీఆర్ రోడ్ షో



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంటు భారస పార్టీ అభ్యర్థి రాగిడి లక్మారెడ్డి కి మద్దతుగా కర్మన్ ఘాట్ నుంచి సరూర్ నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారి నందు రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ,భారస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు.



# బిఆర్ఎస్ పార్టీని మా సమస్యలను పరిష్కరించింది

- మా ఓటు బి ఆర్ ఎస్ కే కంటోన్మెంట్ ప్రజలు - కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్తు మరియు మంచినీటి సరఫరాలో విఫలమైంది - నివేదిత సాయన్న



డివ్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 1వ వార్డు పరిధిలోని సంచార్ వురి కాలనీ ఫేజ్ 1, ఫేజ్ 2, ఉమా నగర్, పబ్లిక్ సెక్టార్, వాయు నగర్ కాలనీ వాసులతో గులాబీ నేతలు భేటీ అయ్యారు. మల్కాజ్ గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి సమావేశమయ్యారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను రాగిడి లక్ష్మారెడ్డి వివరించారు. బీఆర్ఎస్ పార్టీతోనే కంటోన్మెంట్ నియోజకవర్గ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలు కంటోన్మెంట్ అభివృాఎద్ధిని గాలికొదిలేశాయని నివేదిత మండిపడ్డారు. తనకు ఒక్క అవకాశమిస్తే, సమస్యలు లేని నియోజకవర్గంగా కంటోన్మెంట్ ను తీర్చిదిద్దుతానని వెల్లడించారు. అటు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 1వ వార్డులో దాదావు అన్ని పనులు చేశామన్నారు. బీజేపీ మాత్రం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈ సందర్భంగా కాలనీవాసుల నుంచి బీఆర్ఎస్ కు అపూర్వ స్పందన లభించింది. సాయన్న అంటే ప్రజాసేవకు ఒక బ్రాండ్ అని, ఆయన కుమార్తె అయిన నివేదితను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, పలు కాలనీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బద్రుద్దీన్, శేఖర్ తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో పనిచేస్తే విజయం మనదే

నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుందిగల్ మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో.. చిత్తశుద్ధితో పని చేస్తే విజయం మనదే అవుతుందని నర్సారెడ్డి భూపతిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కోలన్ రాఘవ రెడ్డి గార్డెన్స్ లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి సమక్షంలో 12వ డివిజన్ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి సమన్వయంతో, యువ నాయకులు చెరుకుపల్లి మహేష్ ఆధ్వర్యంలో 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 3 కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుచరులు దాదావు 100 మందికి పైగా అధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. మిగతా 2లో

## హైదరాబాద్ పార్లమెంట్‌లోని 1944 పోలింగ్ కేంద్రాలకు 4862 బ్యాలెట్ యూనిట్లు కేటాయింపు-అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃహైదరాబాద్ పార్లమెంటరి నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలకు రెండవ విడుత ఈ.వి.ఎం.యంత్రాలను పారదర్శకంగా కేటాయించడం జరిగిందని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,పోటీలో ఉన్న అభ్యర్థులు,హైదరాబాద్ జనరల్ అబ్జర్వర్ పి.ఐ. శ్రీవిద్య సమక్షంలో రెండవ విడత ర్యాండమైజేషన్‌ద్వారా ఈ.వి.ఎం.లను కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ పార్లమెంటరిలోని పోలింగ్ కేంద్రాల వారిగా రెండవ విడత ర్యాండమైజేషన్‌ద్వారా బ్యాలెట్ యూనిట్‌లను కేటాయించడం జరిగిందన్నారు. హైదరాబాద్ నియోజకవర్గంలో 30 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నందున,ఒక్కొక్క బ్యాలెట్ యూనిట్‌లో 15 మంది +నోటకుగాను 2 బ్యాలెట్ యూనిట్లు అవసరంకాగా నియోజకవర్గంలోని 1944 పోలింగ్ కేంద్రాలకు అదనంగా 25శాతంతో 4862 బ్యాలెట్ యూనిట్లు (మలక్‌పేట్‌లో 750,కార్వాన్‌లో 778,గోషామహల్‌లో 588,చార్మినార్‌లో 495,చాంద్రాయణ్‌గుట్టలో 763,యాకుత్‌పురాలో 830,బహదూర్‌పురా అసెంబ్లీ సెగ్మేంట్‌లో 658 మొత్తంకల్పి 4862) బ్యాలెట్ యూనిట్లు అవసరం కాగా,మొదటి విడత ర్యాండమైజేషన్‌ద్వారా 2427 బ్యాలెట్ యూనిట్లు, ఆదివారం రోజున రెండవ విడత ర్యాండమైజేషన్‌ద్వారా 2427 బ్యాలెట్ యూనిట్లను పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించడం జరిగిందని ఆయన చెప్పారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు వాహన అనుమతులను వెంటనే తీసుకోవాలని, అభ్యర్థులు ఫారమ్ -8ను సమర్పించిన 24 గంటల్లోనే ఐ.డి. కార్డు జారీ చేస్తామని ఆయన తెలిపారు. 10 పోలింగ్ స్టేషన్లకు ఒక సెక్టోరల్ అధికారిని నియమించడం జరిగిందని,ఎన్నికల సందర్భంగా పనిచేయని యంత్రాల స్థానంలో 20 నిమిషాల్లోనే సి.సి.టి.వి. వీడియో కవరేజీ సమక్షంలో రిప్లేస్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జనరల్ అబ్జర్వర్ పి.ఐ. శ్రీవిద్య,డి.ఆర్.ఓ. వెంకటాచారి,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీలో ఉన్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో పనిచేస్తే విజయం మనదే

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా అతిథులు, ప్రజాప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తూ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాలన, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపునకు అందరూ కృషి చేయాలని, మంచి నాయకత్వం కలిగిన సునీత మహేందర్ రెడ్డిని పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, అందుకు మనమందరం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, అశోక్, సాయి ముదిరాజ్, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బంజారహిల్స్‌లోగల ఆఫ్టర్ 9 పబ్ పై దాడులు నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః బంజారహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల "ఆఫ్టర్ 9 క్లబ్" మేనేజ్‌మెంట్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా కార్యకాలాపాలు నిర్వహించి, విచ్చలవిడిగా శబ్ద కాలుష్యంతోపాటు అమ్మాయిలతో డ్యాన్స్‌లు నిర్వహించి, మహిళలను కించపరిచేవిధంగా అశ్లీల నృత్యాలు చేస్తూ,స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు,శనివారం అర్థరాత్రి క్లబ్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి,ఇద్దరు మేనేజర్లు,ఓ క్యాషియర్, ఓ డి.జె. ఆపరేటర్,ఐదుగురు బౌన్సర్లు,131 మంది మగ కస్టమర్లు, 32 యువతులను రప్పించి ఆశ్లీల నృత్యాలను క్లబ్ మేనేజ్‌మెంట్ పాల్పడడంతో,అట్టి క్లబ్‌పై దాడులు నిర్వహించి,వారిమీద తగిన కేసులు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ దాడి కేసులో ,వెస్ట్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఈ.జంగయ్య,ఎస్.ఐ. జి. నవీన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తానంటూ మోసగించిన ఘరానా మోసగాడిని అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃదేశ,విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగులకు నిండా మోసగించి,వారివద్దనుంచి అందినకాడికి డబ్లులు దండుకుని తప్పించుకుని తిరుగుతున్న ఘరానా మోసగాడిని ఆదివారం నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్స్ డి.సి.పి. దారా కవిత తెలిపిన వివరాల ప్రకారం....కర్ణాటక రాష్ట్రం బెంగుళూర్ నగరానికి చెందిన ఎస్.మహేష్ సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు జాబ్‌లను ఇప్పిస్తానంటూ ఎంతో మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడు. ఈ ఘరానా మోసగాడు మల్టీ నేషనల్ కంపెనీ (ఎం.ఎన్.సి.)ల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తించి,వారివద్దనుంచి అందినంత డబ్బులు దండుకున్నాడు. ఇలా ఈ మోసగాడు దేశ వ్యాప్తంగా నిరుద్యోగులకు జాబ్‌లు ఇప్పిస్తానంటూ నిండా మోసగించి,వారివద్దనుంచి ఏకంగా రూ.46,19,000ల మేరకు వసూలు చేసినట్లు సైబర్ క్రైమ్స్‌కు ఫిర్యాదు అందినట్లు డి.సి.పి. తెలిపారు. ఎం.ఎన్.సి. కంపెనీల్లో ఉద్యోగంవస్తే, తమ జీవితాలు ఎంతో బాగుపడతాయని ఎంతో నమ్మకం ఉంచుకున్న నిరుద్యోగుల జీవితాల్లో , ఈ ఘరానా మోసగాడు నిండా వారిని ముంచేశాడు. ఈ మోసగాడు ప్రధానంగా సోషల్ మీడియాలో ఎం.ఎన్,సి. కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు ప్రకటనలు ఇవ్వగా, అట్టి ప్రకటనలను చూసిన నిరుద్యోగులు వెంటనే మోసగాడిని సంప్రదించారు. అందుకు ఈ మోసగాడు ఏకంగా నిరుద్యోగులకు తగిన ఇంటర్వ్యూలు నిర్వహించి,వారికి ఉద్యోగ నియామక లెటర్లు అందజేసి,వారివద్దనుంచి కొంత మేరకు నగదు డబ్బులను తీసుకుని,వారిని నిండా ముంచివేసి,తప్పించుకుని తిరుగుతున్నాడు. ఈ ఘరానా మోసగాడి ఇచ్చిన నకిలీ నియామక లేటర్‌అని తెలియడంతో ఒక్కసారిగా ఈ నిరుద్యోగులు తాము ఈ మోసగాడి చేతిలో మోసపోవడంతో, న్యాయంకోసం నగర సైబర్ క్రైమ్స్ పోలీసులను ఆశ్రయించడం జరిగిందని, బాధితులనుంచి తమ పోలీసులు ఫిర్యాదులు తీసుకుని,విచారణను ఎంతో పకడ్బందిగా నిర్వహించి,నిరుద్యోగులను నిండా మోసగించిన మోసగాడిని ఎంతో చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేయడం జరిగిందని డి.సి.పి. దారా కవిత తెలిపారు. ఈ కేసులో ఛేదించడంలో ఎంతో కీలక పాత్రను పోషించిన సైబర్ క్రైమ్స్ ఏ.సి.పి. చాంద్ బాషా,ఇన్‌స్పెక్టర్ కె. మధుసూదన్‌రావు, ఎస్.ఐ. మహిపాల్, సునీల్,పి.సి.లు బి. భాస్కర్ (పి.పి.0527),బి. సందీప్ (పి.సి.4658)లను డి.సి.పి. దారా కవిత ప్రత్యేకంగా వారిని అభినందించారు. అనంతరం డి.సి.పి. దారా కవిత మాట్లాడుతూ నిరుద్యోగులు గుర్తు తెలియని వ్యక్తుల ప్రకటనలకు ఏమాత్రం నమ్మవద్దని, దొడ్డి దారిలో ఉద్యోగాలు రావని,వీరి మాటలను ఏమాత్రం నమ్మవద్దన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల ప్రకటనలను నమ్మడంవల్లనే,నిరుద్యోగులు వారి చేతిలో నిండా మోసపోతున్నారని,ఇకనుంచి ఎం.ఎన్.సి. కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు అనే ప్రకటనలనుచూసి ఏమాత్రం మోసపోవద్దని ఆమె పత్రిక ప్రకటనలో కోరారు.

## హైదరాబాద్ ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీకి మద్ధతుగా కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ఏన్నికల ప్రచారం

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జి,మేజర్‌న్యూస్‌ఃహైదరాబాద్ పార్లమెంట్ మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి మద్ధుతుగా ఆదివారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ఆధ్వర్యంలో కార్వాన్ నియోజకవర్గంలోని మజీద్ ఈ బాని హాషిమ్ సర్దార్ బాగ్ తదితర ప్రాంతాల్లో ఏన్నికల ప్రచారం నిర్వహించి,ఇంటింటికివెళ్ళి ఓటర్లను అభ్యర్థించి,వచ్చే ఏన్నికల్లో పతంగ్ గుర్తుకే ఓటువేసి ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీని గెలిపించాలని కోరారు.



## మోదీ నేతృత్వంలోని బిజెపిని ఆశీర్వదించండి

**మొదటి పేజి తరువాయి :**ఆదివారం బషీర్‌బాగ్‌లో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షుడు విరహత్ అలీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు కాంగ్రెస్ హ్యాంలో చాలా స్కామ్ లు జ్రిగాయ్న్నారు. తాము అవినీతి లేకుండా నీతివంత్మైన పాల్న అందిస్తున్నామ్న్నారు. బిఫోర్ మోడీ ఆఫ్ట్ మోడీ అనేది చూడాల్న్నారు. కాంగ్రెస్ హ్యాంలో అనేక కుంభ్కోణాలు జ్రిగాయ్న్నారు. ముస్లింలు కూడా త్కు స్పోస్తున్నార్న్నారు. ప్రపంచం మొత్తం భార్త్ వైపు చూస్తోంద్న్నారు. దేశ వ్యాప్తంగా 400 స్థానాలు దిశ్గా, తెలంగాణ్లో అత్ధిక స్థానాల్లో గెలుపొందేందుకు ప్ర్యిస్తున్నామ్న్నారు. పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా అధికారంలోకి రావాలని చూస్తోందని వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కడా కాంగ్రెస్ పార్టీకి సానుకూలత లేదన్న కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ పాలనకు బీజేపీ పాలనకు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని దుయ్యబట్టారు. బిజెపి పాలనలో దేశం మొత్తం శాంతి నెలకొందని తెలిపారు. ప్రపంచం ముందు పాకిస్థాన్‌ను దోషిగా నిలబెట్టామని, ప్రస్తుతం పాకిస్థాన్‌లో తినిడానికి తిండి లేక బిక్షమెత్తుకుంటుందన్నారు. బషీర్ బాగ్ లోని ప్రెస్ క్లబ్ లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అంతర్జాతీయ స్థాయిలో దేశంలో రహదారులు నిర్మిస్తున్నామని, రూ.1.02 లక్షల కోట్లతో తెలంగాణలో రహదారులు నిర్మించామని, 83 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ అందించామని, 13 కోట్ల ఇళ్లలో టాయిలెట్ల నిర్మాణం చేపట్టామని స్పష్టం చేశారు. రైల్వే శాఖకు నిధుల కొరత లేకుండా చేశామని, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ తయారవుతోందని, 2047 నాటికి భారత్ అభివృాఎద్ధి చెందిన దేశంగా ఎదగాలనేదే బిజెపి లక్ష్యమని కిషన్ రెడ్డి తెలిపారు. బిజెపి హయాంలో ప్రపంచంలోనే భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని, ట్రిపుల్ తలాక్ చట్టాన్ని ముస్లిం సమాజం మొత్తం ఆమోదించిందని, ముస్లిం సమాజం ప్రధాని నరేంద్ర మోడీని సోదరుడిగా చూస్తుందని కిషన్ రెడ్డి ప్రశంసించారు. తెలంగాణ ప్రజలు బిజెపి ఆశీర్వదించబోతున్నారని, ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టే సమయానికి దేశంలో అనేక సమస్యలు ఉన్నాయని, కాంగ్రెస్ హయాంలో అనేక అవినీతి కుంభకోణాలు జరిగాయని, అవినీతిరహిత ప్రభుత్వం కోసమే ప్రజలు 2014లో ప్రధాని మోడీకి ఓటేశారన్నారు. కాంగ్రెస్ చేసిన అన్యాయాలు, అక్రమాలు, అవినీతి, బంధుప్రీతిని బిజెపి సరిదిద్దిందని, అవినీతి ఆరోపణ లేకుండా తొమ్మిదిన్నరేళ్ల బిజెపి పారిపాలించిందని, బిజెపి హయాంలో మతకలహాలు, ఉగ్రవాద కార్యకలాపాలు లేవన్నారు. నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టే సమయానికి దేశంలో అనేక సమస్యలు ఉండేవని గుర్తుచేశారు. కాంగ్రెస్ హయాంలో అనేక అవినీతి, కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. దేశంలో అవినీతిరహిత ప్రభుత్వం ఉండాలని 2014 లో ప్రజలు మోడీని నాయకుడిగా ఎన్నుకున్నారని అన్నారు. ఈ పదేళ్లలో కాంగ్రెస్ చేసిన అవినీతి, అక్రమాలు, బందుప్రీతిని బీజేపీ సరిదిద్దిందని అన్నారు. ప్రపంచ దేశాలను భారత్‌వైపు చూసేలా అభివృాఎద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. దీంతో ఇప్పుడు మూడోసారి ప్రజలు మోడీని ఆశీర్వదించేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. చిన్న అవినీతి మరక కూడా లేకుండా బీజేపీ దేశాన్ని పదేళ్లు పాలించిందని అన్నారు. ఉగ్రదాడులు, మతకలహాలు లేకుండా సాఫీగా సాగిపోయిందని తెలిపారు. మొత్తం దేశంలో శాంతి నెలకొందని వెల్లడించారు. ప్రపంచం ముందు పాకిస్తాన్‌ను దోషి నిలబెట్టడంలో సక్సెస్ అయ్యామని అన్నారు. ఇప్పుడు పాకిస్తాన్ తినడానికి తిండి లేక భిక్షమెత్తుకుంటోందని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో రహదారులను నిర్మిస్తున్నట్లు చెప్పారు. రూ.1.02 లక్షల కోట్లతో తెలంగాణలో రహదారులు నిర్మించినట్లు తెలిపారు. ఇప్పుడు ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ అవతరించిందని అన్నారు. దేశ భవిష్యత్తుకోసం, దేశ అభివృాఎద్ధి కోసం, దేశ గౌరవంకోసం ఓటు వేయాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. అనేక సంవత్సరాలుగా బీజేపీ తెలంగాణలో పోటీ చేస్తుంది. రాష్ట్రంలో బీజేపీకి నేడు ఉన్నటువంటి సానుకూల వాతావరణం గతంలో ఎన్నడూ కనిపించలేదు. మహిళలు, యువకులు, రైతులు, మధ్య తరగతి ప్రజలు బీజేపీకి అండగా నిలుస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మా పార్టీకి ఆదరణ పెరుగోంది. ఓ సునామీ లాంటి అండర్ కరెంట్ క్షేత్ర స్థాయిలో కనబడుతోంది. జూన్ 4న వెలువడే ఫలితాల్లో ఈ ప్రభంజనాన్ని చూస్తారని కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బీజేపీకి సానుకూల వాతావరణం ఉందన్నారు. నా రాజకీయ జీవితంలో ఇంత సానుకూల వాతావరణం ఎప్పుడూ చూడలేదన్నారు. బీజేపీకి ఇప్పుడున్న ఆదరణ గతంలో లేదన్నారు. దేశభవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు బీజేపీకి ఓటేయ్యాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి కుంభకోణాలు సాధారణం అన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. అవినీతి, కుంభకోణాలు దేశ ప్రజలను గాయపర్చాయన్నారు. మోదీపాలనలో ఒక్క రూపాయి అవినీతి కూడా లేదన్నారు. 2014 కు ముందు హైదరాబాద్ బాంబు పేలుళ్లు ఉండేవి.. టెర్రరిజం విషయంలో మోదీ ప్రభుత్వానిది జీరో టోలరెన్స్ అని కిషన్ రెడ్డి అన్నారు. మోదీ పాలనలో భారత దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్య గల దేశాల్లో ఐదవ స్థానానికి ఎదిగిందన్నారు. ఎవరూ ఊహించని రీతితో ఎదిగిందన్నారు. ఎవరూ ఊహించని రీతితో బ్రిటన్ లాంటి దేశాలను వెనక్కి నెట్టి ఆర్థికంగా బలపడిందన్నారు. మాన్యుఫాక్చరింగ్ హబ్ గా ఇండియా మారబోతుందన్నారు. మేకిన్ ఇండియా కాన్సెప్ట్ ను ఇన్వాల్స్ చేసి దిగుమతులు తగ్గించుకొని ఎగుమతులను పెంచే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మహిళల సాధికారత విషయంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. డిఫెన్స్ తో సహా అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహిస్తున్నామన్నారు. సైనిక స్కూళ్లలో అడ్మిషన్లు ఇస్తున్నామన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామన్నారు. ముస్లిం మహిళల గౌరవాన్ని పెంచేవిధంగా ట్రిపుల్ తలాక్ ను రద్దు చేశామన్నారు. బీజేపీ ప్రభుత్వ నిర్ణయాలను ముస్లిం మహిళాలోకం యాక్సెప్ట్ చేసిందన్నారు.

# హస్తం పార్టీలో జోరందుకున్న ప్రచారం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం పార్టీ ప్రచారం జోరందుకుంది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ఇంటింటికీ తిరుగుతూ తమ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ఆదివారం మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమారుడితో కలిసి అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ వారికి మద్దతుగా 4వ డివిజన్ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీనియర్ నాయకులు సురేంద్ర కుమార్ యాదవ్, 5వ డివిజన్ కార్పొరేటర్ ఇంద్రజిత్ రెడ్డి ఆధ్వర్యాలలో ఈ ప్రచారం నిర్వహించారు. అదే విధంగా ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ, కోలన్ వీరేందర్ రెడ్డి, గంగెయ్యేల శ్రీనివాస్ యాదవ్, ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, వాణి స్టీఫెన్ పాల్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్, మహేందర్ రెడ్డి, అశోక్, శ్రీనివాసరావు, మధుసూదన్ రెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, ఎన్ఎంసి మహిళా ప్రెసిడెంట్ కడియాల ఇందిరా, వైస్ ప్రెసిడెంట్ గిరిజకుమారి, జెనరల్ సెక్రెటరీ యశోద, నాయకులు, స్థానిక నివాసులు, ప్రగతి నగర్ ఇంకాయిన్ చౌరస్తా నుండి భారీ ర్యాలీగా ఆయా డివిజన్ల కాలనీ, అపార్ట్మెంట్స్, పలు ప్రాంతాలలో ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ప్రజలను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లా సుధీర్ రెడ్డి, రాములు నాయక్, సీనియర్ యువ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, సభ్యులు, సంక్షేమ సంఘం సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక నాయకులు, నివాసులు, పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎవరెన్ని కుట్రలు పన్నినా సునీతా మహేందర్ రెడ్డి గెలుపుని ఆపలేరు : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : బీఆర్ఎస్, బిజెపి పార్టీలు ఒక్కటై కాంగ్రెస్ పార్టీని ఓడించాలని చూస్తున్నాయని, ఎవరెన్ని కుట్రలు పన్నినా సునీతా మహేందర్ రెడ్డి గెలుపుని ఆపలేరని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండే లక్ష మెజారిటీ వస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా రంగారెడ్డి నగర్ 127 డివిజన్ లో రంగారెడ్డి నగర్, పంచశీల కాలనీ, చెన్నారెడ్డి నగర్ కాలనీల్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించేందుకు హస్తం గుర్తుకి ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలే సునీత మహేందర్ రెడ్డిని గెలిపిస్తాయని అన్నారు. సునీత మహేందర్ రెడ్డి గత 15 ఏళ్లుగా జడ్పీ చైర్మన్ గా పనిచేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, ఎంపీగా గెలిస్తే మన మల్కాజ్గిరి ప్రాంతాన్ని మరింత అభివృాఎద్ధి చేస్తారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృాఎద్ధి చేసుకుందామని అన్నారు. ఎన్నికల తర్వాత మిగతా హామీలను కూడా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శివకుమార్ నాయకులు మోతె శ్రీనివాస్ యాదవ్, వెంకట్, సుబ్బారెడ్డి, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలో న్యూ జెన్ స్కూల్ ఆఫ ఏక్సలెన్స్ విద్యార్థుల రికార్డు బ్రేక్-కాపురి రవికుమార్

అబిడ్స్ జోన్ ఇన్చార్జ్,మేజర్న్యూస్ఃపదవ తరగతి పరీక్షల్లో న్యూజెన్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థిని,విద్యార్థులు తమ పాఠశాలనుంచి ఏకంగా ఐదుగురు 10/10 జి.పి.ఏ.,8 మంది 9.8 జి.పి.ఏ., 11 మంది 9.7 జి.పి.ఏ.,13మంది 9.5 జి.పి.ఏ.,5గురు 9.3 జి.పి.ఏ.,7గురు 9.2 జి.పి.ఏ.,7గురు 9.0 జి.పి.ఏ.,తోపాటు మరో 56 జి.పి.ఏ. గ్రేడ్‌లలో ఉత్తీర్ణులయి,తమ పాఠశాల పేరు,ప్రతిష్టలను నిలబెట్టారని న్యూ జెన్ స్కూల్ ఆఫ్ ఏక్సలెన్స్ చైర్మన్ కాపురి రవికుమార్,కరస్పాండెంట్ కాపురి శ్వేతలు తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులకు కంప్యూటర్ ఏడ్యుకేషన్ (బేసిక్ లర్నింగ్ ఆన్ కోడింగ్ అండ్ ఎ.1),డిజిటల క్లాస్ రూమ్స్,డ్యాన్స్,పెయింటింగ్,కరాటే,యోగావంటి ప్రత్యేక తరగతులుకూడ నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. తమ పాఠశాల క్యాంపస్‌ను మొత్తం సి.సి.కెమెరా నిఘాలో ఉంచామని,విద్యార్థులకోసం తాగడానికి ఆర్.ఓ.వాటర్ సౌకర్యం,ఆటలు ఆడేందుకు ప్రత్యేకంగా ప్లే గ్రౌండ్,ఇండోర్ గేమ్స్‌వంటి సదుపాయాలనుకూడ సమకూర్చడం జరిగిందన్నారు. తమ పాఠశాల పదవ తరగతి పరీక్షల్లో తమ పాఠశబూల విద్యార్థిని,విద్యార్థులు నెం.1 ర్యాంకులు సాధిస్తున్నారని,2021-22లో ఏకంగా ఏడుగురు 10/10 జి.పి.ఏ.ను సాధించారని,2022-23లో 5గురు 10/10 జి.పి.ఏ.ను సాధించి రికార్డును సృష్టించారని వారు పేర్కొన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనను బోధించడం,క్రమశిక్షణ,ప్రతి వారం పర్సనాలిటీ డెవలప్‌మెంట్ తరగతులు,వాల్యూ ఏడ్యుకేషన్ క్లాస్‌లను నిర్వహించడం, కమ్యూనికేషన్ స్కిల్స్,డెవలప్‌మెంట్ ఆఫ్ ఇంటర్ పర్సనల్ స్కిల్స్,సైన్స్ ప్రాజెక్టులు,ఇంట్రాడక్షన్ ఆఫ్ కంప్యూటర్‌తోపాటు ఐ.సి.ఎస్.ఈ.,సి.బి.ఎస్.ఈ. స్టాండర్స్ సిలబస్‌నుకూడ విద్యార్థులకు తగిన అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. తమ పాఠశాల ఉత్తమ విద్యా బోధన,ఉత్తమ ఫలితాలను,క్రమ శిక్షణకు ఎంతో మారుపేరుగా నిలిచి,ప్రతి ఏటా పదవ తరగతి పరీక్షల్లో నెం.1 ర్యాంకులు సాధించడంలో ఎప్పటికి ముందుంటుందని వారు చెప్పారు.



## బీసీ జర్నలిస్టుల సమావేశం విజయవంతం చేయాలి : శిల్వేరి శ్రీశైలం



కూకట్ పల్లి, మేజర్ న్యూస్ బీసీ జర్నలిస్టుల లకిడికపూల్ సెంట్రల్ కోర్ట్ హోటల్ లో నిర్వహించబడుతుందని సీనియర్ జర్నలిస్ట్ శిల్వేరి శ్రీశైలం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షులు డా.కే లక్ష్మణ్ హాజరవుతారని తెలిపారు. సమాజాన్ని ప్రభావితం చేసే మేధావి వర్గమైన జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ పరిస్థితులను అధిగమించడానికి జర్నలిస్టుల సమస్యలపై చర్చించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నటువంటి పరిస్థితుల్లో సమాజంలో బీసీ జర్నలిస్టుల పాత్ర, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దృాఎష్టికి తీసుకువచ్చేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బీసీ జర్నలిస్టులు హాజరై జయప్రదం చేయాలని సిల్వేరి శ్రీశైలం కోరారు.

# కిషన్‌రెడ్డి గెలుపు ఖాయం :డా.కే.లక్ష్మణ్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః గాంధీనగర్ డివిజన్‌లో సబర్మతి నగర్ , అరుంధతి నగర్ , ధోబీ ఘాట్, గిరినగర్,గాంధీనగర్ బస్తీ, 3 వ వంతు బస్తీల్లో బీజేపీ ప్రచారం నిర్వహించింది .రాజ్యసభ సభ్యుడు డా.కే.లక్ష్మణ్, గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావని వినయజికుమార్ బస్తీల్లో పర్యటించారు. దళిత బస్తీలు, సబర్మతి నగర్ ముస్లీం బస్తీల్లో సైతం బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని డా.కే.లక్ష్మణ్ పేర్కొన్నారు. పేదలకు మేలు చేసేది బీజేపీనే, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. బీజేపీపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసారు డా.లక్ష్మణ్. మైనార్టీల మేలు కోసం బీజేపీ కృషిచేస్తుందన్నారు. సికింద్రాబాద్ నియోజక వర్గంలో ఎంపీగా మరోసారి కిషన్‌రెడ్డి గెలుపు ఖామయన్నారు.బీసీల ద్రోహిగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని డా.కే.లక్ష్మణ్ అన్నారు. అన్నివర్గాల ప్రజలు పీఎం మోడికి అనుకూలంగా ఉన్నారని తెలంగాణలో బీజేపీ పతాకం ఎగురుతుందని డా.కే.లక్ష్మణ్ అన్నారు.బీజేపీని గెలిపించాలని బస్తీవాసులను డా.కే.లక్ష్మణ్ కోరారు.

## భరతనాట్యోత్సవంలో ‘ హరిప్రియ’ శిష్యబృందం సందడి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః నాట్యవిభూషణ్ తుమ్మలపల్లి హరిప్రియ భరతనాట్యగురువు. శార్వాణి నాట్యకళాశాల(బాచుపల్లి).తల్లి చాగంటి శ్రీలక్ష్మి ప్రోత్సాహంతో బాల్యం నుండే నాట్యంలో ప్రవేశించింది తుమ్మలపల్లి హరిప్రియ.ఎంఫార్మసీ, ఎంసీజే చదువు కున్నారు.తల్లి నటరాజ అవార్డు, నాట్యచైతన్య అవార్డు,నాట్యశ్రీ అవార్డు... తదితర ఎన్నో పురస్కారాలను వివిధ సంస్థలను అందుకున్నారు నాట్యోత్సవాల్లో ప్రథమ బహుమతులను పొందారు. విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ భాగ్యనగర భరతనాట్యం నేషనల్ లెవల్ డ్యాన్స్ పోటీలను రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ పోటీల్లో తుమ్మలపల్లి హరిప్రియ నృత్యగురువు శిష్యబృందం బాలలు పాల్గొని తమ నృత్యాలతో అలరించారు.

## మలక్‌పేట్ నియోజకవర్గంలో గడప గడపకువెళ్ళి ఏన్నికల పాదయాత్ర చేసిన బి.ఆర్.ఎస్. పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్ న్యూస్ఃబి.ఆర్. ఎస్. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆదివారం మలక్‌పేట్ నియో జకవ ర్గంలోని వినయ్‌నగర్ కాలనీ, గణేష్ టెంపుల్, లక్ష్మినగర్ కాలనీ, సుబ్రమణ్యం బస్తీ, విషన్‌నగర్,సింగరేణి ఆఫీస్ కాలనీ,సింగరేణి క్వార్టర్స్‌లలో గడప,గడపకువెళ్ళి స్థానిక ఓటర్లనుకల్సి వచ్చే లోక్‌సభ ఏన్నికల్లో బి.ఆర్.ఎస్. పార్టీ గుర్తు అయిన కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రారంభంలో గడ్డం శ్రీనివాస్ యాదవ్ పార్టీ నేతలతోకల్సి బైక్ ర్యాలీ నిర్వహించగా, స్థానిక బస్తీవాసులు ర్యాలీకి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.సీనియర్ నేతలు మైకోల్ మహేందర్ యాదవ్, సీతారాంరెడ్డి,శ్యామ్‌సుందర్‌రెడ్డి,స్వప్నరెడ్డి,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్‌లో మాజీ కార్పోరేటర్ లక్ష్మీప్రసన్న విస్తృత ప్రచారం



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని విజయపురికాలనీ ఫేస్-1. ఎన్జీఓస్‌కాలనీ, బిఎన్‌రెడ్డినగర్ కాలనీలలో మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం, ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధి కోసం పార్లమెంట్ ఎన్నికల్లో పట్నం సునీతమహేందర్‌రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముద్దగౌని రంజిత్‌గౌడ్, శోభ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో వాడవాడలా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం



నిజాంపేట్ మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వాడవాడలా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ లపై ప్రజలకు వివరిస్తూ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపించాలని డివిజన్ ఇంచార్జ్ సూరగాని వీరబాబు గౌడ్ కోరారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలను రాజశేఖర్ రెడ్డి సూచనల మేరకు 2వ డివిజన్ ఇంచార్జ్ సూరగాని వీరబాబు గౌడ్, డివిజన్ అధ్యక్షులు దాసరి చందు ఆధ్వర్యంలో జిపిఆర్ లేఅవుట్ కాలనీవాసుల కోరిక మేరకు కాలనీలో పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు స్థానిక సమస్యలు అయిన డ్రైనేజీ, సిసి రోడ్లు గురించి శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలకు విన్నవించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ ఎలక్షన్ అయిపోయిన వెంటనే డ్రైనేజీ, రోడ్డు సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులను సునీత మహేందర్ రెడ్డి విజయం కొరకు కృాషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వాసు, హరీష్, రవీందర్ రెడ్డి, ప్రసాద్, మురళీకృాష్ణ, రమేష్, శ్రీను, క్రాంతి కుమార్, వెంకట్రావు, గణేష్, ఎరికల రెడ్డి, కాలనీవాసులు అంబారెడ్డి, రాకేష్ రెడ్డి, శ్యామ్, సంతోష్ రెడ్డి, తిరుపతి రెడ్డి పృాఎథ్వి రెడ్డి రవీందర్ రెడ్డి, నవీన్, కుమార్ సతీష్, శివ, శ్రీను, చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

# బిజెపిని గెలిపించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసుకుందాం : కార్పొరేటర్ విజయలక్ష్మి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : దేశాన్ని అన్ని రంగాలలో అభివృాఎద్ధి పరుస్తున్న ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించి ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిని చేసి తెలంగాణ రాష్ట్ర అభివృాఎద్ధికి బాటలు వేసుకుందామని కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ప్రణీత్ ప్రణవ్ యాంటీలియాలో ఎన్ఎంసి 1వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ విజయాన్ని కాంక్షిస్తూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవభారత నిర్మాత నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. కమలం గుర్తుపై ఓటు వేసి బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 71 బూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస రెడ్డి, 72 బూత్ ప్రెసిడెంట్ విజ్ఞాన్ రెడ్డి, సునీల్ రెడ్డి, బెల్లంకొండ శ్రీనివాస్, వంశీ కిరణ్, భారతి, బాబురావు, శ్రీకాంత్, రాజన్, నాగేశ్వరరావు, సతీష్ అబ్బరాజు, రమణ, ప్రసాద్ పాల్గొనడం జరిగింది.

రెయిన్బో కాలనీలో ముమ్మర ప్రచారం రెయిన్బో కాలనీలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేంద్ర విజయాన్ని కాంక్షిస్తూ ఎన్ఎంసీ 1వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం చేశారు. బిజెపితోనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృాఎద్ధి చెందుతుందని కార్పొరేటర్ విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, అశోక్ చౌదరి, శ్రీనివాస్, ప్రవీణ కుమార్, సురేంద్ర, డివికె రాజు, ప్రసాద్, శివారెడ్డి, సుందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. కెఆర్సిఆర్ కాలనీలో బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రచారం కె ఆర్ సి ఆర్ కాలనీలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృాఎషి చేయాలని 1వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు అన్నారు. ఈనెల 13వ తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రమ్య, గాయత్రి, లక్ష్మి, పార్వతి, శాంతా గోపినేడు, సమీరా, అపర్ణ, మాధురి పాల్గొన్నారు.

# గద్దె విజయ్‌నేత సేవలు హర్షణీయం

**- సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత - గద్దె విజయ్ 5వ చలివేంద్రం ప్రారంభోత్సవంలో వక్తలు**



వనస్థలిపురం,మేజర్న్యూస్ః సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందులో భాగంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గద్దె విజయ్‌నేత సేవా కార్యక్రమాలు హర్షణీయం అని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. విజయ్‌నేత సేవలను యువత స్ఫూర్తిగా తీసుకొని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. ఆదివారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గౌతమినగర్ వై జంక్షన్‌లో భారత సేవా సాకర్ ఫోరం (బి.ఎస్.ఎస్.ఎఫ్ ) సభ్యులు, సామాజిక కార్యకర్త, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీడీపి అద్యక్షులు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5వ చలివేంద్రాన్ని పలువురు ప్రముఖులు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్‌నేత మాట్లాడుతూ సమాజ హితం కోరుతు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరిగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేసవి తాపంతో అల్లాడుతున్న కాలనీల వాసులు, బాటసారులకు చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయన్నారు. సామాజిక సేవ కార్యక్రమాల నిర్వహణతో తనను అభినందిస్తు ప్రోత్సహిస్తున్న పెద్దలకు ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత కృతజ్ఞతలు తెలియజేవారు. అతిధులు సచివాలయనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు కూర్మారావు, బాల్‌రెడ్డి, వి.వి.వి సత్యనారాయణ, ఆర్.కె రమణనాయుడు, సాంబశివరావులు మొదటి రోజు మజ్జిగతో చలివేంద్రాన్ని ప్రారంభిస్తు వేసవిలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో తోడ్పాటునందిస్తాయన్నారు. కార్యక్రమంల నాయకులు వినోద్‌చారి, అనిల్‌నేత, రఘునాయుడు, మురళిసుమన్, వేఖర్, రఘు నాయక్, బాలక్రిష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ మేనేజ్‌మెంట్ కో-ఆర్డినేటర్‌గా గుంజ శ్రీనివాస్ నియామకం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ కో-ఆర్డినేటర్‌గా గుంజ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈమేరకు టి.పి.సి.సి.ఏలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ కన్వీనర్ కపిలవాయి దిలీప్‌కుమార్ నాంపల్లిలోని గాంధీభవన్‌లో ఆదివారం జరిగిన టి.పి.సి.సి. ఏలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో గుంజ శ్రీనివాస్ పేరును లాంఛనంగా ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో గుంజ శ్రీనివాస్‌తోపాఉ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర కాంగ్రెస్ పార్టీ ఏలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ ఇన్‌ఛార్జీగా టి.పి.సి.సి.. ఉపాధ్యక్షులు ఎం.ఆర్.జి.వినోద్‌రెడ్డి,కో-ఆర్డినేటర్‌గా సీనియర్ కాంగ్రెస్ నేతలు జి. నరసింహగౌడ్, మంజులరెడ్డి,జి. రాఘవేంద్ర,కె.చిన్నారెడ్డిలనుకూడ నియమించినట్లు కపిలవాయి దిలీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ ఏలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ కో-ఆర్డినేటర్‌గా నియమించినందుకు ప్రత్యేకంగా కపిలవాయి దిలీప్‌కుమార్‌గార్కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతలు ఎంతో శ్రద్ధతో నిర్వహించి,మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీ మైనంపల్లి హనుమంతరావు ఆదేశానుసారంతో త్వరలో జరిగే లోక్‌సభ ఏన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి గెలుపుకు,పార్టీ సత్తాను చాటిచెప్పేందుకు తనవంతు శక్తివంచన లేకుండా పాటుపడతానన్నారు.

# అమ్మ ఒడిలా చేనేత : నటి సౌమ్య జాను

**సత్యసాయిలో సిల్క్ అండ్ కాటన్ ఫ్యాబ్ ఆఫ్ ఇండియా వస్త్ర ప్రదర్శన షురూ**



సోమాజిగూడ/మేజర్ న్యూస్:క్రాఫ్ట్స్ అండ్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ - గుజరాత్ నేతృాఎత్వంలో శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్య సాయి నిగమాగమంలో ఏర్పాటైన 6 రోజుల రోజుల సిల్క్ అండ్ కాటన్ ఫ్యాబ్ ఆఫ్ ఇండియా వస్త్ర ప్రదర్శన ను ఆదివారం నాడు ఉదయం టాలీవుడ్ వర్ధమాన నటి సౌమ్యా జాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృాఎతి లో సిల్క్ హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందనీ, నేటికి వాటిపై వన్నె తగ్గలెదన్నారు. దేశంలో ని పలు నగరాల చేనేత కారులు ఒకే వేదికలో పట్టు, కాటన్ హ్యాండ్ లూమ్ వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచడం అభినందనీయమని ఆమె అన్నారు. నిర్వాహకులు జయేష్ మాట్లాడుతూ మే 9వ వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 నగరాల నుండి చేనేత కారులు , చేతి పని బృాఎందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 70 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.



కాప్రా,మేజర్ న్యూస్..,చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు చర్చిలలో అదివారం స్థానిక కార్పోరేటర్ బోంతు శ్రీదేవి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిదిలోని విఅర్ కాలనీ,ఐజీ కాలనీ,విద్యామారుతి కాలనీలలోని పలు చర్చిల ప్రత్య పార్దనలు నిర్వహించారు. ఆనంతరం చర్చి ఫాసర్ల చే సమావేశం నిర్వహించి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ అభ్యర్ది పట్నం సునీతా మహేందర్ రెడ్డి ని భారీ మోజారీటీతో గెలిపించాలని అమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకుల, కార్యకర్తలు పాల్గోన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. చర్లపల్లి డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ,సోనియాగాంధీ నగర్ కాలనీలలో బిజేపి నాయకులు ఇంటీంటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ ప్రధాన మంత్రి ప్రవేశపెట్టీన పలు సంక్షేమ పథకాలను వారు ప్రజలకు వివరించి మల్కాజిగిరి భారతీయ జనతా పార్టీ అభ్యర్ది ఈటెల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆ కార్యక్రమంలో బిజేపి డివిజన్ అధ్యక్షులు నాధం, నాయకులు కాసుల సురేందర్ గౌడ్,లక్ష్మణ్ గౌడ్, చల్లా ప్రబాకర్, రేగోండ వెంకులు, కశువుజ్జుల విద్యాసాగర్,గణేష్ గౌడ్,లక్ష్మినారాయణ గౌడ్,శ్రీనివాస్ ముదిరాజ్, అప్పినాయి తదితరులు పాల్గోన్నారు.

# శార్వాణి బాలల సందడి...



శ్రీశార్వాణి నాట్యకళాశాల చిన్నారులు రవీంద్రభారతిలో విజయమాధవి సేవా సాంస్కృతిక అకాడమీ వేదికపై భరతనాట్యం కనులపండువగా నర్తించారు. విరాజిత కులకర్ణి, మాచినేని అమ్రిత లహరి, బోడిరెడ్డి శశ్మిత, రోకుల శ్రీహితలు భరతనాట్యం చేసారు. నృత్యగురువు తుమ్మలపల్లి హరిప్రియ, బాలలను విజయమాధవి సంస్థ , అతిథులు ఘనంగా సత్కరించారు. -ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

# బీజేపీకి ఓటు వేస్తే ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకుంటాం : కొండా సంగీతా రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలందరికీ సురక్షితమైనటువంటి జీవితాన్ని అందించేందుకు కట్టుబడి ఉందని చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి ప్రముఖ వ్యాపారవేత్త అయిన డాక్టర్ సంగీతారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆమె కొండాపూర్ లోని హోటల్ మినర్వా గ్రాండ్ లో జరిగిన ఆత్మీయ భేటీలో ఆమె పలువురు ఐటి నిపుణులు, యువతీ యువకులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక బిడ్డ పుట్టినప్పుడు ఎలాగైతే తాము జాగ్రత్తలు తీసుకుంటామో అదే విధంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి నియోజకవర్గ ప్రజల గురించి కూడా అంతే జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని సూచన చేశారు. ప్రధాని మోదీ భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పారని ఆమె తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలువుతున్న నరేంద్రమోదీని మరోసారి ప్రధాని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కొండా సంగీతారెడ్డి చెప్పారు. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ రోజుకు నాలుగు నుంచి ఐదు గంటలు మాత్రమే నిద్రపోతారని. ఆయన రోజుకు దాదావు 18 గంటలు కష్టపడతారని ఆయనలో ఒక దైవ శక్తి దాగి ఉందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ప్రపంచంలోని అగ్రరాజ్యాల అధినేతలు కూడా ఇవాళ నరేంద్ర మోదీని విశ్వగురుగా కీర్తిస్తున్నారని ఆమె అన్నారు. దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపిచడానికి నరేంద్రమోదీని, చేవెళ్లను ప్రగతి మార్గంలో పయనించజేయడానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కొండా సంగీతారెడ్డి కోరారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డికి చేవెళ్ల ప్రాంతంపై ఎనలేని అభిమానమని, అందుకే ఆయన నిత్యం ప్రజా సేవలోనే ఉంటారని ఆమె చెప్పారు. మే 13న జరగనున్న పోలింగ్ లో పెద్ద సంఖ్యలో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు ఉన్నారు.

## గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మాజీ గవర్నర్ తమిళసై




హైదరాబాద్ మేజర్ న్యూస్ : గంగవుత్రుల ఆత్మీయ సమ్మేళనం లో కొన్ని సమస్యలపై తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ తమిళసై కి వినతి పత్రం ఇచ్చారు. ఈ వినతి పత్రాన్ని ఆస్తా అధికార ప్రతినిధులకు ఇవ్వవ గలరని కోరడమైనది ఈ సందర్భంగా హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొంపెల్లి మాధవి లత మాట్లాడుతూ వెనుకబడిన గంగవుత్ర కులానికి అన్ని విధాల సహకరిస్తానని వారు హామీ ఇచ్చినారు పెద్ద ఎత్తున గంగవుత్రులు పాల్గొన్న ఈ సమావేశానికి విచ్చేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ మీరంతా నాకు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మరియు గంగవుత్రులు సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ సౌందర్య రాజన్ తమిళసై మరియు పార్లమెంట్ అభ్యర్థి కొంపెల్లి మాధవి లత మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రీహరి మరియు గుడబోయిన శివరత్నం స్థానిక గంగవుత్ర సంఘం ప్రధాన కార్యదర్శి వేణుబాబు మరియు ఇతర సంఘాలకు నుండి విచ్చేసిన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు అందరూ కలిసి మాధవి లత కు సౌందర్యరాజనుకు చాప చాపలు మరియు వల తో పాటు మెమరండం కూడా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గాండ్ల నిరంజన్ బాబు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్ట నర్సింగరావు ఓబీసీ మోర్చా గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బిజెపి డివిజన్ అధ్యక్షులు దుర్తుల శ్రీనివాస్ బీజేవైఎం కార్వాన్ డివిజన్ అధ్యక్షులు మామిడి శివ చంద్రకాంత్ భరత్ కుమార్ శివ శంకర్ గుర్రం సత్యనారాయణ కుడుముల రాకేష్ మహిళా మోర్చా కార్వాన్ అసెంబ్లీ కన్వీనర్ రాజ్యలక్ష్మి మహిళా సంఘం అధ్యక్షులు స్వాతి గారు రేఖ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డి ఓ పెద్ద స్కాం స్టర్

**- చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి..!!**



హైదరాబాద్, మేజర్ న్యూస్ :చేవెళ్లలో ప్రస్తుతం కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న ఎంపీ రంజిత్ రెడ్డి అనేక కుంభకోణాలకు పాల్పడ్డాడని ఆయన గతంలో పౌల్ట్రీ కి సంబంధించిన పలు అవకతవకలకు పాల్పడిన చరిత్ర ఉందని చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన ఖాజాగుడాలోని గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్స్, శిల్ప ఐటి పార్క్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించి, అనంతరం క్లబ్ హౌస్ మాట్లాడారు. ఈ సమావేశంలో ఆయన ఐటీ నిపుణులు, అలాగే వారి కుటుంబ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిని ఉద్దేశించి పలు ఆరోపణలు చేశారు. వీటిలో ప్రధానంగా గత ప్రభుత్వంలో రంజిత్ రెడ్డి కోడిగుడ్ల స్కాంకు పాల్పడినట్లు ఆరోపణ చేశారు. ముఖ్యంగా ధర తక్కువ ఉండే చిన్న కోడిగుడ్లను అంగన్వాడీ సెంటర్లకు, స్కూళ్లకు సప్లై చేసి డబ్బులు వెనకేసుకున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే రామానాయుడు స్టూడియోస్ దగ్గర భూకబ్జాలకు పాల్పడి ఓ దేవాలయాన్ని సైతం కూల్చివేసినట్లు ఆయన రంజిత్ రెడ్డిపై ఆరోపణలు చేశారు. అవినీతి కార్యకలాపాలకు పాల్పడే వారిని ప్రజలు దూరంగా పెట్టాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపిద్దాం : మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలువుకై ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సూచనల మేరకు డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి , సీనియర్ నాయకులు గొట్టిముక్కుల పెద్ద భాస్కర్ రావు ,నాయినేని చంద్రకాంత్ రావు కలిసి బూత్ కమిటీల సమావేశంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొన్నారు

ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రంగారావు మాట్లాడుతూ బూత్ కమిటీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు కూడా బూతులలో గడపగడపకు వెళ్లి మనం చేసిన అభివృద్ధి మన ప్రభుత్వం చేసిన పథకాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ మోసపూరితమైనటువంటి హామీలను ఇచ్చి నెరవేర్చకపోవడాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. అదేవిధంగా కాసాని జ్ఞానేశ్వర్ గెలువుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు



గడపగడపకు వెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ , బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేవెళ్ల అభివృద్ధి జరగాలంటే రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి : జగదీశ్వర్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చెవెళ్లే అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జెసి గౌడ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరవున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి జగదీశ్వర్ గౌడ్, డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంశిగుడా పరిధిలోని సాయి చరణ్ కాలనీ, ఇందిరానగర్ కాలనీలలో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి .డాక్టర్.జి రంజిత్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :బిజెపి గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చెయ్యాలని భారతీయ జనతా పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం హిమాయత్ నగర్ డివిజన్ లోని 18 బూత్ లో కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ బిజెపి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ లో బిజెపి గెలువు ఖాయమైందని వారు స్పష్టం చేశారు. కిషన్ రెడ్డి ముచ్చటగా రెండోసారి కాషాయం జెండా అని అత్యధిక మెజారిటీతో వికరిస్తున్నారని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, ఉపాధ్యక్షులు పందిర్ల ప్రసాద్, నవీన్, నరహరి, తుల్జారామ్, అర్జున్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ నాట్య దినోత్సవం




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ద డాన్స్ ఇండియా మ్యాగజైన్ ఇంటర్నేషనల్ డాన్స్ డే తెలంగాణ స్టేట్ అవార్డ్స ని త్యాగరాయ గాన సభలో వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ వీఎన్ విష్ణు , హరికథా కళాకారుని పద్మశ్రీ అవార్డు సంగీత నాటి అకాడమీ అవార్డు ఉమామహేశ్వరి ఎడిషనల్ కంట్రోల్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీమతి సంగీత పాల్గొన్నారు. సిల్వర్ గుంగ్రూ అవార్డుని ఆంధ్ర నాట్య కళాకారుడు సంగీత నాటిక అకాడమీ అవార్డు గ్రహీత కళా కృష్ణ అందజేయడం జరిగింది కూచిపూడి నాట్యాచార్యులు పసుమర్తి శేషుబాబు గారికి అందజేయడం జరిగింది. బెకాన్స్ ఆఫ్ లైట్ అవార్డుని కూచిపూడి నాట్య కళాకారుని యశోద ఠాకూర్ కి ఇవ్వడం జరిగింది. ద డాన్స్ ఇండియా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డుని ప్రముఖ విశ్లేషకులు సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ రఫీ కుప్రధానం చేసారు.



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి జి కిషన్ రెడ్డి గెలువు కొరకు డివిజన్ నుండి మరోసారి భారీ ఓట్ల మెజారిటీని అందిస్తాం అన్నారు గాంధినగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ గారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా గురువారం , , ఉల్లిగడ్డ బస్తి,శ్రీ లక్ష్మి గణపతి ఆలయం వీధి, స్టాఫ్ క్వార్టర్స్ తో పాటు పలు బస్తీల్లో ఇంటింటికీ బిజెపి ఎన్నికల ప్రచార పాదయాత్ర, డివిజన్ బిజెపి నాయకులతో కలిసి నిర్వహించారు:

# ఐక్యతతో ఉండి సమస్యలు పరిష్కరించుకుందాం: గంజి శ్రీనివాస్ నేత

▶▶ పద్మశాలీల అభ్యున్నతికి ప్రభుత్వం సహకారం అందిస్తుంది :జగదీశ్వర్ గౌడ్ ▶▶ సామాజిక సేవలో పద్మశాలీలు: డాక్టర్ భద్ర ▶▶ అన్ని వర్గాలకు ఉపయోగపడే పద్మశాలీలు జాతికే ఆదర్శం కావాలి





హైదరాబాద్, మేజర్ న్యూస్: పద్మశాలీలు అన్ని వర్గాలకు ఆదర్శంగా ఉండే రీతిలో ముందుకు సాగాలని ప్రముఖులు ఆకాంక్షించారు. హైటెక్ సిటీ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. స్వాగత్ డి రాయల్ హోటల్ కొండాపూర్ నందు జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, మహిపాల్యా దవ్, సామాజిక సంఘ సేవ నాయకులు ప్రొఫెసర్ సి హెచ్ భద్ర, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గుజ్జ శ్రీకాంత్, అమ్మ అవయవ దాన ఫౌండర్ గంజి ఈశ్వర లింగం, చేనేత జీవిత చరిత్ర సినిమా దర్శకులు డా.కస్తూరి శ్రీనివాస్, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఫైలింగ్ ఇండియా కంపెనీ సీఈవో చల్లూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శ సభాధ్యక్షులు గంజి శ్రీనివాస్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుటకై తాము సిద్ధమని, శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని పద్మశాలీలు , దాదావు 20 వేల ఓటర్స్ కలిగి ఉన్నారు. ప్రతి ఒక్కరి ఓటు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రంజిత్ అన్న గెలుపుకు కృాఎషి చేస్తామని చెప్పారు. ముఖ్య అతిధి జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ హైటెక్ సిటీ పద్మశాలి సంఘం గత ఆరు సంవత్సరాల నుండి ప్రతి కార్యక్రమానికి తనను ఆహ్వానించడం జరుగుతుంది హైటెక్ సిటీ పద్మశాలి సంఘం అనేక కార్యక్రమాలు జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమం, వనభోజనాల కార్యక్రమం, ఆత్మీయ సమ్మేళనం, ఆవిష్కరణ, మహిళా దినోత్సవ కార్యక్రమం, సంక్రాంతి ముగ్గుల పోటీలు, హెల్త్ క్యాంపులు, ఆచార్య కొండా లక్ష్మణ్ బావూజీ జయంతి ఉత్సవాలు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరుడు సర్దార్ సిరిపురం యాదయ్య పద్మశాలి బిడ్డ వర్ధంతి వేడుకలు నిర్వహిస్తూ సామాజిక స్పృాఎహతో, సామాజిక బాధ్యతతో ఇతర్రతా కార్యక్రమాలు కొనసాగిస్తున్నా గంజి శ్రీనివాస్ భుజస్కందాల మీద వేసుకొని దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్తున్నారు. సంఘ శ్రేయస్సు కోసం, సంఘ అభివృాఎద్ధి కోసం తప్పకుండా గంజి శ్రీనివాస్ ఆశించినట్టుగా ఈ యొక్క సంఘంలో నిరుపేద కుటుంబాలు ఉన్నాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ప్రకారం సంక్షేమ పథకాలను తప్పకుండా ప్రతి ఒక్క పద్మశాలి బిడ్డకు అందిస్తామని తెలుపుతూ అదే రకంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 400 గజాల ప్లాటును ప్రభుత్వం తరఫున ఇప్పించాలని కోరడమైనది. దాన్ని కూడా ఈ ఎన్నికల కోడ్ అనంతరం ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకెళ్లి నేను రంజిత్ రెడ్డి కలిసి మీకు ఇప్పిచ్చే ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను.ప్రొఫెసర్ సిహెచ్ భద్ర మాట్లాడుతూ ఈ సమాజంలో సామాజిక బాధ్యతతో మనం జీవించాల్సినటువంటి అవసరం ఉంది. ప్రధానంగా దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్నటువంటి పరిణామలను దృాఎష్టిలో పెట్టుకొని మనం ఈ యొక్క పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మంచి వ్యక్తిని ఎన్నుకొని మన విలువైన ఓటును వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మోత్కూరు విజయలక్ష్మి మాట్లాడుతూ సంఘ అభివృాఎద్ధిలో మన వంతు కృాఎషి చేయాలని, మహిళలు ముందుకు రావాలని మహిళలు ఎంతో చైతన్యవంతులుగా ఎదిగి సమాజానికి కావలసినటువంటి న్యాయం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. సంఘం అభివృాఎద్ధి, ప్రతిభా పురస్కారాలు, హెల్త్ క్యాంప్, బ్లడ్ క్యాంప్ నిర్వహించుట, వార్షిక సభ్యత్వం నిర్వహించుట, కుల బంధువులకు ప్రభుత్వ పథకాలు చేరేలా ప్రయత్నించడం పై గౌరవ సభ్యుల సమక్షంలో ఇట్టి అంశాలపై నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి గంజి వర్రపసాద్, గౌరవ అధ్యక్షులు మేర్వ సత్యనారాయణ, ముఖ్య సలహాదారులు బొల్లి కృాఎష్ణ హరి ,పండాల నరసింహులు, మోత్కూరి విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు డాక్టర్ గడ్డం వెంకటేష్, సిల్వేరి మహేష్, పాలాది ప్రభాకర్, న్యాయ సలహాదారులు అనిల్ వైద్య, చెన్న రాము, గంజి సాయికృాఎష్ణ, గద్దె శ్రీనివాస్ గారు, తిరుమల రఘురాం, గడ్డం సురేష్, కర్నాతం మునీందర్, వైద్య శ్రీదేవి, గంజి అనురాధ, సిల్వేరి శోభ గారు, తాటి విజయలక్ష్మి, సంఘ ప్రతినిధులు మోత్కూరి కృాఎష్ణ, ఉప్పల నగేష్, డా.సదానందం, డా.బిట్ల ప్రభాకర్, యేశాల సత్యం, గడ్డం వెంకటేష్ చింతకింది శ్రీధర్, వై.వి. రమణ, జన్ను దేవేందర్, మేర్వ విజయలక్ష్మి, గోరంట్ల నీరజ నర్సింహులు , దీప్తి ప్రియ చిరంజీవి ,గంజి రమ్య, ప్రియాంక, తిరుమల రాధిక, ఉప్పల ఉమాదేవి, ప్రవళిక, వాస కేశవ్, గంజి ఈశ్వరయ్య, బిట్ల రాజేందర్, మైపాల్, గుజ్జ కిరణ్, గంజి నరేందర్, గంజి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## 17న శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధనోత్సవం

సన్నాహక సమావేశంలో విశ్వకర్మ నాయకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన ఉత్సవాల సన్నాహక సమావేశం ఆదివారం సాధికారత భవనంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు కౌలె జగన్నాదం అధ్యక్షతన జరిగింది. ఈ నెల 17వ తేదీన ఉప్పల్ భగాయత్‌లోని విశ్వకర్మ భవన నిర్మాణ ప్రాంగణంలో నిర్వహించతలపెట్టిన శ్రీశ్రీశ్రీ శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధనోత్సవం గురించి సమావేశంలో చర్చించారు. ఇందుకు గాను ఒక కమిటిని ఏర్పాటు చేసుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలకు సంభందించిన పంచదాయిల, వివిధ కులసంఘాల నాయకులు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కమిటి ఏర్పాటు కోసం ఇదే బిసిభవన్‌లో మే 7వ తేదీన మంగళవారం ఉదయం 10 గంటలకు సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో బిసి సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్‌చారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి అనంతోజు బ్రహ్మచారి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, యూత్ నాయకులు మేడోజు రామబ్రహ్మం, బొడ్డుపల్లి మాధవాచారి, తాటికొండ శ్రీనివాసాచారి, యూత్ నాయకులు అభిషేక్, భువనగిరి ఐక్య సంఘం మండల అధ్యక్షులు మునిగంటి బ్రహ్మచారి, వేదాస్ రాష్ట్ర కోశాదికారి కనపర్తి లక్ష్మయ్య, విశ్వకర్మ కళా మండలి వ్యవస్థాపకులు, గాయకులు విద్యానందచారి, గాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## పట్నం సునీత మహేందర్‌రెడ్డికే మాలల మద్దతు

మాల ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ జి.చెన్నయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీ,ఎస్టీ, బిసిల రిజర్వేషన్లను తొలగిస్తారని, రాజ్యాంగాన్ని మార్చి వేస్తామని ఆ పార్టీ పెద్దలె చెబుతున్నారని రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే కేంద్రంలో బిజెపిని గద్దె దించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాల ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ జి.చెన్నయ్య పిలుపునిచ్చారు. బిఎన్‌రెడ్డినగర్‌లో నిర్వహించిన సమావేశంలో మాల ప్రజా సంఘాల జెఎసి వర్కింగ్ ప్రసిచైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు చేపూరి శంకర్‌లతో కలిసి మాట్లాడుతూ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి సునీతమహేందర్‌రెడ్డి ని అత్యంత మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి పాలనలో దళిత, గిరిజన, మైనార్టీలతో పాటు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వారిపై దాడులు నిత్యం జరుగుతున్నాయని, ఈ దేశ మెజారిటీ ప్రజలకు రక్షణతో పాటు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దళితులకు మూడు ప్రత్యేక కార్పోరేషన్లతో పాటు అన్ని కులాల అభివృద్ధికి కార్పోరేషన్‌లను ఏర్పాటు చేశారని దళిత బహుజనులు మరింత అభివృద్దిలోకి రావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని చెన్నయ్య పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఎస్సీ కార్పోరేషన్ ను నిర్వీర్యం చేశారని దళితులకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని సబ్ ప్లాన్ నిధులను సైతం పక్క దారి పట్టించారని చెన్నయ్య ఆరోపించారు.

## సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంపై గులాబి జెండా ఎగురవేస్తాం -సామల హేమ, కార్పొరేటర్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా కార్పొరేటర్ సామల హేమ మధున నగర్ ఎస్.ఆర్. హాస్పిటల్ బ్యాక్ సైడ్ ప్రాంతం, శాబాజిగూడ ప్రాంతాల్లో నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని గత ప్రభుత్వ హయాంలోనే సంక్షేమంను అందించామని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే కరువు అని కరెంట్ తిప్పలు, నీళ్ల తిప్పలు మళ్ళీ మొదలయ్యాయి అని అన్నారు. రు గ్యారెంటీలు అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. ప్రజల్లో మా అభ్యర్థి అయిన పద్మారావు గౌడ్‌ను గెలిపిస్తామని ధీమాగా చెప్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు సెంట్రల్ కోర్టు హొటల్ లో బీసీ జర్నలిస్టుల సమావేశం

విజయవంతం చేయాలి: సీనియర్ జర్నలిస్ట్ సిలివేరి శ్రీశైలం



హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్ లోని లక్డికాపూల్ సెంట్రల్ కోర్ట్ లో బీసీ జర్నలిస్టుల సమావేశం నిర్వహించబడునని సీనియర్ జర్నలిస్ట్ సిలివేరి శ్రీశైలం తెలిపారు. తేదీ 7-5-20 24, మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు లకిడికపూల్ సెంట్రల్ కోర్ట్ హోటల్ లో నిర్వహించబడునని సీనియర్ జర్నలిస్ట్ శిల్వేరి శ్రీశైలం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె లక్ష్మణ్ హాజరవుతారని తెలిపారు. సమాజాన్ని ప్రభావితం చేసే మేధావి వర్గమైన జర్నలిస్ట్ లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ పరిస్థితులను అధిగమించడానికి జర్నలిస్టుల సమస్యలపై చర్చించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నటువంటి పరిస్థితుల్లో సమాజంలో బీసీ జర్నలిస్టుల పాత్ర, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దృాఎష్టికి తీసుకువచ్చేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బీసీ జర్నలిస్టులు హాజరై జయప్రదం చేయాలని సిల్వేరి శ్రీశైలం కోరారు

## బౌద్ధనగర్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న మాజీ మేయర్ బండకార్తీక చంద్రారెడ్డి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా బౌద్ధనగర్ డివిజన్‌లోని బూత్ 69, 70, 71లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికింద్రాబాద్ నుండి కిషన్ రెడ్డిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించడానికి నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో రమేష్ గౌడ్ ఇంచార్జి, డివిజన్ అధ్యక్షుడు హనుమంతు, బూత్ కో ఆర్డినేటర్ ఓం ప్రకాష్, బైరి సురేష్, సమన్వయ కర్త, రేవంత్ సమన్వయకర్త, మహిళా అధ్యక్షురాలు బైరి అమరావతి, జి.ఎస్. నాగరాణి, నర్సింగ్ సతీష్ నేత, రాజ్‌కుమార్, లడ్డు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీలకు అండగా ఉన్నది ప్రధాని మోడీనే



హైదరాబాద్ మేజర్ న్యూస్ : బిజెపి ఓబిసి సామాజిక సమ్మేళనం హైదరాబాద్ పార్లమెంట్ గోల్కొండ జిల్లా కార్వాన్ లో బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షులు ఉదయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి . బిజెపి హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాధవి లత బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మాజీ ఎంపీసీ కమిషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ లు విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఓబిసి లను చేసిన సంక్షేమాలను గురించి వివరిస్తూ జాతీయ బీసీ కమిషన్ను చట్టబద్ధత కల్పించింది మోడీ , 27 మంది ఓబీసీ కేంద్ర మంత్రుల నియమించింది మోడీ ప్రభుత్వం ,జనాభాలో 50 శాతం కానీ ఎక్కువ అన్న ఓబిసి వర్గానికి చెందిన వారు మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలు పొందడం జరిగింది . 18 వృాఎత్తులకు సంబంధించి పీఎం విశ్వకర్మ యోజన ద్వారా ఓబిసి లకు ఎంతో మేలు జరుగుతుంది.. ఓబిసి ల వ్యతిరేకి కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్.. కాకా కలేకర్ కమిషన్ను బుట్ట దాఖలు చేసింది జవహర్లాల్ నెహ్రూ , మండల కమిషన్ నీ పార్లమెంట్లో విభేదించింది రాజీవ్ గాంధీ రాహుల్ గాంధీ మోడీ అనేవారు దొంగ అని యావత్ ఓబిసి సామాజిక వర్గానికి అవమానించడం జరిగింది. దీనిపై అతనిపై కోర్టులో కేసు కూడా జరుగుతుంది.. ఈ మధ్యకాలంలో రేవంత్ రెడ్డి బిజెపి రిజర్వేషన్లు ఎత్తేస్తుందని దుష్ప్రచారం చేస్తున్నాదు. బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాని కె కాకుండా సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల వారికి కూడా 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత మోడీ దే. కెసిఆర్ బీసీ సబ్ ప్లాన్ అమలు చేయలేదు 10 సంవత్సరాలు బీసీ రుణాలు పక్కనపెట్టి ఎన్నికల ముందు ఏదో కొంతమందికి రుణాలు ఇచ్చి మోసం చేసిండు. .. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ శాతం తగ్గించి రాజకీయంగా అనిచి వేయడం జరిగింది. అని వివరించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి, బిజెపి ఓబిసి జిల్లా కోఆర్డినేటర్ పూసరాజు, మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్ ఘనాతే మోర్చా రాష్ట్ర, కార్యదర్శి మోకాళ్ళ, మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ ప్యారాసాని వెంకటేష్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ద్విజెర్ సింగ్, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ఇన్చార్జ్ రవీందర్ సింగ్ కార్పొరేటర్ లాల్ సింగ్ కార్వాన్ అసెంబ్లీ కన్వీనర్ గోవర్ధన్ శ్రీనివాస రామాపురం ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా నర్సింగరావు బిజెపి, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు ముకేశ్ సాగర్, ప్రవీణ్ కుమార్ సుధాకర్ యాదవ్ వివిధ కుల సంఘాల నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి చక్కటి సందేశం అందించే ద స్కూల్ సినిమా త్వరలో తెరపైకి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :సమాజానికి, విద్యనభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు చక్కటి సందేశం అందించే వినూత్న కథతో మాబ్యానర్ లో ద స్కూల్ ( ప్లేస్ అఫ్ లెర్నింగ్ ) సినిమా రూపొందిస్తున్నట్లు ఎల్ ఎన్ క్రియేషన్స్ నిర్మాత శివ రెమిడాల అన్నారు. ఎల్ ఎన్ క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న ద స్కూల్ సినిమా ముహూర్తం ఆదివారం ఫిలింనగర్ లోని ఫిల్మ్ ఛాంబర్ లో ప్రముఖ సినీనటులు ఆర్కె భగవాన్, రాజా రవీంద్ర సమక్షంలో ప్రారంభించారు. రాజా రవీంద్ర క్లాప్ వుట్టగా ఆర్కే భగవాన్ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్న సినిమాల తోనే సమాజానికి మంచి సందేశం ప్రజలలోకి వెళుతుందన్నారు. నటుడు ఆర్కే భగవాన్ మాట్లాడుతూ మంచి సందేశాత్మక చిత్రంగా ద స్కూల్ నిలవాలని ఆకాంక్షించారు. మరో నటుడు రాజా రవీంద్ర మాట్లాడుతూ మంచి అభిరుచి గల నిర్మాత శివ రెవిడాల సారథ్యంలో తెరకెక్కుతున్న ద స్కూల్ విజయవంతం కావాలని ప్రజలకు సందేశాత్మకంగా సినిమా ఉండాలని సూచించారు. దర్శకుడు వాల్మీకి మాట్లాడుతూ విభిన్నమైన కథాంశంతో ద స్కూల్ తెరకెక్కిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు మదర్స్ డే సందర్భంగా ఎల్ఎన్ క్రియేషన్స్ రూపొందించిన అమ్మసాంగ్ ను వారు ఆవిష్కరించి తిలకించారు. నటీనటుల ఎంపిక తో పాటు అనుభవం కలిగిన సాంకేతిక నిపుణులతో నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో చిత్ర హీరో ప్రిన్స్ నవీద్ ఖాన్, హీరోయిన్ స్నేహ, సీనియర్ నిర్మాత రమేష్ వుప్పాల, విజయ్ ఠాగూర్, రాజేష్ రాథోడ్, దామూరి హరి, వైవా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో జోష్..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పజ్జన్న ను ఎంపీగా గెలిపించాలనికోరుతూబీ ఆర్ ఎస్ శ్రేణులు రాంనగర్ చౌరస్తాకు భారీగా తరలివ చ్చారు.భారీగా జనసమీకరణ చేశారు.టీ. పద్మారావు గౌడ్ కు మద్దతుగా మాజీ మంత్రి కేటీఆర్ హాజరయ్యారు.కార్య క్రమాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఆధ్వర్యంలో జరిగింది.జై యువసేన ; యువనేత ముఠాజయసింహ సభను సమన్వయము చేశారు.అన్ని డివిజన్స్ నుండి బీ ఆర్ ఎస్ టీం నేతలు పాల్గొన్నారు.

## నియామక పత్రాలు అందజేసిన కార్పొరేటర్ పి.విజయ రెడ్డి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలో మైనార్టీ చైర్మన్ గా హిమాయత్ నగర్ డివిజన్ కు చెందిన ముజాఫర్ (ముజ్జు లాల) ని మరియు గ్రేటర్ హైదరాబాద్ మైనార్టీ చైర్మన్ హర్షద్ షేక్ లను నియమించగా వారికి నియామక పత్రాన్ని అందజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి. విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ) కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలోనే నియోజకవర్గ అభివృద్ధి : ఎమ్మెల్యే మాధవ కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే ఎంతో అభివృాఎద్ధి చేశానని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృా ఎష్ణారావు అన్నారు. ఆదివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో కలసి ఫతేనగర్ డివిజన్, ఓల్డ్ ఎయిర్ పోర్ట్ రోడ్ లో పార్క్ భరత్ నగర్ పార్క్ ల నందు మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ యంపి అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలువు కొరకు వాకర్స్ తో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు పగడాల బాబు రావు , తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గున్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ కాలనీ అధ్యక్షులు రాందాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.

## గుబ్బల లక్ష్మీనారాయణకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : టిఆర్ఎస్ నాయకుడు గుబ్బల లక్ష్మీనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్గిరి టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేటీఆర్ కు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అన్నారు. చిత్తశుద్ధితో పనిచేసి పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయానికి ప్రతీఒక్కరు కషి చేయాలని కోరారు.

## చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు పక్కా..బొల్లేపల్లి సీతారామరాజు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, చేవెళ్లే పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలువు ఖాయమని మేడ్చల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతారామరాజు అన్నారు. హైదర్ నగర్ డిజిట్ పరిధిలోని 468, 469, 470 శక్తి కేంద్రం ఇన్చార్జిగా సమతా నగర్ కాలనీ యువత మిత్రులు నవీన్ రెడ్డి, రమేష్ , శివ తో కలిసి సమతా నగర్ కాలనీ ప్రచారం చేస్తూ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలువులో.. మీరు తప్పకుండా మీ కృాఎషి ఉండాలని కోరారు.. సందర్భంగా వారు మాట్లాడుతూ మరొక్కసారి హ్యాట్రిక్ ప్రధానమంత్రిగా గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. శేర్లింగంపల్లి నియోజకవర్గంలో అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి భారీ మెజార్టీ వచ్చే విధంగా కృాఎషి చేస్తామని తెలిపారు.

## కెవిఆర్‌కు మద్దతుగా కొడుకు, కోడలు ప్రచారం



హైదరాబాద్, మేజర్ న్యూస్, చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు కోసం కుటుంబ సభ్యులు జోరుగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా తారూరు మండలంలోని పలు గ్రామాల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి కుమారుడు విశ్వజిత్ రెడ్డి, కోడలు రిషికా రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుండా విశ్వజిత్ రెడ్డి మాట్లాడుతూ ఈసారి లోక్ సభ సభ్యుడిగా చేవెళ్ల ప్రజలు సత్తా ఉన్న నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. నరేంద్ర మోడీని మరోసారి ప్రధాని చేయడానికి దేశం మొత్తం సిద్ధంగా ఉందని అందులో చేవెళ్ల ప్రయాణం కూడా భాగం కావాలని విశ్వజిత్ రెడ్డి పిలువునిచ్చారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి చేరుతున్నాయని వీటిని మరింత చేరువ చేసేందుకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి లాంటి విజన్ ఉన్న నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన సూచించారు.ఈ ప్రచారంలో వికారాబాద్ జిల్లా బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలకు అండగా ఉంటుంది : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అన్ని మతాలకు అండగా ఉంటుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. ఆదివారం పలు చర్చిల పాస్టర్ల ఆహ్వానం మేరకు బండి రమేష్ ఆదివారం కెపిహెచ్బి కాలనీలోని పలు చర్చిల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కాలనీ రోడ్ నెంబర్ వన్ లోని ట్రినిటీ లూథరన్ చర్చి, లార్డ్ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతను గెలిపించాలని కోరారు. సునీత ఓ మహిళగా ఎంతో అనుభవజ్ఞురాలు నిబద్ధతతో రాజకీయాలు నిర్వహిస్తున్నారని తప్పనిసరిగా ఆమెను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేకల మైఖేల్, జార్జ్ హెర్బర్ట్, కొడారి ఏసు పాదం, ప్రేమ మూర్తి, తిమోతి సునీత, హెర్బట్, కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి ,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, రాజవుత్, శివ చౌదరి , తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభలు మాధవరం కృాఎష్ణారావు పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణా రావు ఫతేనగర్ డివిజన్ కి చెందిన సీనియర్ నాయకులు గోవిందప్ప, ఖలీల్ అనారోగ్యం తో బాధపడుతున్న విషయాన్నీ తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బిక్షపతి తదితరులు పాల్గున్నారు.

# రిజర్వేషన్ల రద్దు పై కాంగ్రెస్ చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

▶▶ రాజ్యాంగాన్ని అంబారీపై ఊరేగించిన ఘనుడు నరేంద్ర మోడి ▶▶ అంబేద్కర్ను ఎన్నికల్లో ఓడించిన చరిత్ర కాంగ్రెస్ కు ఉంది ▶▶ రాజ్యాంగాన్ని తమ కుటుంబం కోసం వందసార్లకు పైగా సవరణలు చేశారు ▶▶ 356 ఆర్టికల్ అడ్డుపెట్టుకొని వివిధ రాష్ట్రాలలో ముఖ్యమంత్రిలను మార్చడం, ఎమర్జెన్సీనీ విధించింది కాంగ్రెస్ ▶▶ అమిత్ షా అన్న మాటలను వక్రీకరించి అసత్య ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలి ▶▶ నకిలీ వీడియోతో నమ్మించేందుకు ప్రయత్నిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అరెస్టు చేయాలి ▶▶ ఎన్నికల అనంతరం కాంగ్రెస్కు వచ్చేవి గాడిద గుడ్డు సీట్లే ▶▶ బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీశ్వ ఓం ప్రకాష్ వెల్లడి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు, రాజ్యాంగంలను రద్దు చేస్తుందంటూ నకిలీ వీడియోలతో అసత్య ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఓబీసీలకు వెంటనే క్షమాపణ చెప్పాలని బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు భీశ్వ ఓం ప్రకాష్ డిమాండ్ చేశారు. 1947 స్వాతంత్రం అనంతరం దేశానికి ప్రధానిగా ఎన్నికైన నెహ్రూ దేశంలోని అన్ని రాష్ట్రాలు రిజర్వేషన్లను వ్యతిరేకించాలంటూ ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఉత్తరాలు రాసిన విషయాన్ని రేవంత్ రెడ్డి తెలుసుకోవాలని కోరారు. ఆదివారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో దళిత మోర్చా రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. హోం మంత్రి అమిత్ షా ఎన్నికల ప్రచార సభలో మతం పేరిట ముస్లింలకు రిజర్వేషన్లు నేరమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ రాష్ట్రాలలో ఓబీసీల రిజర్వేషన్లకు గండి కొడుతూ, ముస్లింలకు రిజర్వేషన్లు కట్టబెట్టడం అన్యాయమని అన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓబీసీ రిజర్వేషన్లను బిజెపి ప్రభుత్వం అధికారంలోకొస్తే రద్దు చేస్తుందంటూ షా మాటలను వక్రీకరించిన వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేసి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటని అన్నారు. గతంలో ఇందిరా గాంధీ హయాంలో 356 ఆర్టికల్ ని అడ్డుపెట్టుకొని 1977లో ఎమర్జెన్సీ, రాష్ట్రాల సీఎంలను మార్చడం, 1982లో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూలదోయడం లాంటి విద్రోహ చర్యలకు పాల్పడింది కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. గాంధీల కుటుంబం తమ అవసరాల కోసం రాజ్యాంగాన్ని 100 సార్లకు పైగా సవరణలు చేసిన విషయం రేవంత్ రెడ్డికి గుర్తు లేదా అని ప్రశ్నించారు. రాజ్యాంగం రచించిన అంబేద్కర్ను దళితుడని పలు ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడించిన విషయం దేశమంతటికి తెలుసునని ఆక్రోషించారు. ఖాన్, రహీంల రక్తాన్ని కలిగిన గాంధీల కుటుంబం, ఓబీసీల రిజర్వేషన్లను వివిధ రాష్ట్రాలలో గండి కొడుతూ ముస్లింలకు ఇస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలని చెప్పారు. రాజ్యాంగ నిర్మాతలు మతం పేరిట రిజర్వేషన్లు ఇవ్వడం నేరమని రాజ్యాంగంలో స్పష్టం చేసిన ... గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం దొడ్డిదారిలో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించిన విషయం ప్రజలు గుర్తించాలని తెలిపారు. రాజ్యాంగాన్ని గుజరాత్ లో నరేంద్ర మోడీ అంబారీ మీద ఊరేగించి భగవద్గీత తో సమానని చాటిన విషయాన్ని దేశ ప్రజలు గుర్తించాలని తెలిపారు. అటువంటి మోడీ ,షా ల ద్వయం 400 సీట్లతో అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లు రద్దు చేస్తానన్నారనీ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం హాస్యాస్పదంగా ఉందని వెల్లడించారు. ఫేక్ వీడియోలతో పసలేని వాదనలు చేసి ప్రజలను రెచ్చగొట్టి, అధికారంలోకి రావాలని చూస్తున్నా కాంగ్రెస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీసీ ప్రధానిగా ఉన్న మోడీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తాడం టూ కాంగ్రెస్ అధినాయకత్వం చేస్తున్న విప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని పిలువునిచ్చారు. కనుక ఫేక్ వీడియోలతో ప్రజల్లో భయాందోళనలు కలిగించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రానికి బిజెపి గాడిద గుడ్డు బహుమానంగా ఇచ్చిందంటూ ,సభలలో ఊదరగొడుతున్న రేవంత్ రెడ్డికి, రానున్న ఎన్నికల్లో ఆ గుడ్డే మిగలనున్నది అనే విషయం ఎన్నికల అనంతరం తెలుస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ, గోల్కొండ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాజేందర్, ఎస్సీ మోర్చా హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ నిర్మల్ రాజ్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రాకేష్ ,యువమోర్చా ఉపాధ్యక్షులు అరవింద్, ఎస్సీ మోర్చా రాష్ట్ర స్పోక్స్ పర్సన్ బొమ్మల మహేందర్, రాష్ట్ర కార్యదర్శి శేఖర్, ఎస్సీ మోర్చా నాయకులు అనిల్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాకేష్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్, సిటి ఎస్సి మోర్చా స్పోక్స్ పర్సన్ మంత్రి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి
# చిన్నమనేని స్రవంతి అండా

▶▶ చేవెళ్ల ఎంపీ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ▶▶ జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి విస్తృత ప్రచారం ▶▶ దేశంలో కోసం ధర్మం కోసం బిజెపి అంటూ ▶▶ మహిళా లోకాన్ని తట్టి లేపుతూ బిజెపి సిద్ధాంతాలు బోధిస్తూ ముందుకు ▶▶ నిస్వార్థంగా, నిజాయితీగా ఉండే కొండా విశ్వేశ్వర్ రెడ్డి ▶▶ అలాంటి నేతను ఎంపీగా గెలిపించాలని అభ్యర్థిస్తున్న స్రవంతి ▶▶ ప్రచారంలో దూసుకెళ్తున్న స్రవంతిని అభినందిస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీత విశ్వేశ్వర్ రెడ్డి




హైదరాబాద్, మేజర్ న్యూస్: రాజకీయాలంటే స్వార్థం కాదని నిస్వార్థంగా నిజాయితీగా ప్రజలకు సేవలు అందించే నాయకుడని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి అన్నారు. గత 15 రోజులుగా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువును కాంక్షిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆర్విన్ కాలనీ, వివేకానంద నగర్ డివిజన్ లలో ప్రచారాన్ని విస్తృఎతంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మేధావులు ఆలోచనపరులు విజ్ఞలను కలిసి భారతీయ జనతా పార్టీని గెలిపించాలని కోరుతున్నారు. ప్రచారం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేపథ్యానికి సంబంధించి దేశం కోసం ధర్మం కోసం భారతీయ జనతా పార్టీ అని, మహిళ లోకాన్ని తట్టి లేవుతూ నీతి నిజాయితీ ధర్మానికి ప్రతికగా ఉండాల్సిన సనాతన హిందూ ధర్మం కాపాడే బిజెపి నీ గెలిపించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నొక్కి చెబుతున్నారు.నిస్వార్థంగా, నిజాయితీగా ఉండే కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇలాంటి నాయకున్ని భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా బరిలోకి దింపిందని ఆయనను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత అందరి పైన ఉందని ప్రచారాన్ని ఉమ్మరం చేస్తున్నారు చిన్నమనేని స్రవంతి. చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి చెన్నమనేని స్రవంతిని కలిసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఒకరి సహకారం మరొకరి ప్రగతికి శ్రీకారం అన్న విధంగా వీరిద్దరి ఆలింగనం అద్భుత క్షణాలను ఆవిష్కరించింది.

# వరద ముప్పు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం

▶▶ మల్కాజ్గిరి ప్రజల ఆశీర్వాదంతోనే సీఎం అయ్యానని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ▶▶ అన్ని వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ▶▶ సంక్షేమ సంఘాల సమీక్షలో కొండల్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృఎద్ధి చేయనున్నట్లు సీఎం సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డి అన్నారు .లింగోజిగూడ డివిజన్ గ్రీన్ పార్క్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువు కోసం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ ,శ్రీనివాస కాలనీ, త పోవన్ కాలనీ, వడ్డెర బస్తి కాలనీ సభ్యులతో శనివారం రాత్ర నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా కొండల్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి తో పాటు రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి ,మాజీ కార్పొరేటర్ లు ముద్రబోయిన శ్రీనివాస్ రావు, సామ రమణారెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ తో కలిసి ఆయన మాట్లాడారు. ఎల్బీనగర్ నియోజకవర్గం అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంతో అభిమానం అని తాను ఎంపీగా నిలబడ్డప్పుడు ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు పెద్ద మెజార్టీ ఇచ్చి గెలిపించినందుకే నేడు ముఖ్యమంత్రి అయ్యానని ప్రతి సమావేశంలో పేర్కొంటున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో వర్షాలు కురిచినప్పుడు మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ నుండి హస్తినాపూర్ నుండి వచ్చే వరద నీటి సమస్య శాశ్వతం పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి నిధులు మంజూరు చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృఎషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మల్కాజ్గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ లింగోజిగూడ డివిజన్లో ఏ సమస్య ఉన్న దగ్గర ఉండి పరిష్కారాన్ని కృఎషి చేస్తున్నానని ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించాలని ఆయన కోరారు. ఏ సమస్య ఉన్న తన దృఎష్టికి తెస్తున్నారని వాటి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. గ్రీన్ పార్క్ కాలనీలో సమస్యలపై వెంటనే స్పందించి పనులు చేయించినట్లు తెలిపారు . మహిళల అభ్యున్నతి కోసం స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన డ్వాక్రా మహిళలు గ్రూపులు వడ్డీ లేని రుణాలు కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా తొలగించారని కాంగ్రెస్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలు అన్ని గ్రూపులకు అర్హులైన ప్రతి మహిళకు 2500 పెన్షన్ ఇవ్వడానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గం లో 19 లక్షల మంది మహిళలు ఉన్నారని అందుకే మహిళా అభ్యర్థి సునీత మహేందర్రెడ్డి ని నిలబెట్టినట్లు తెలిపారు. మహిళలందరూ కలిసి సునీత మహేందర్రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్య తేలుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ నెంబర్ మల్లవరపు శాలిని , డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, సుధీర్ రెడ్డి, జైపాల్ రెడ్డి,విష్ణు, వెంకట్ రెడ్డి,దయానంద్, యస్వంత్ రాజ్, శ్రీకాంత్,శివ గౌడ్,మాజీ అధ్యక్షులు వెంకటరెడ్డి,నరేందర్, రోహిత్, శ్రీనాథ్ రావు, శ్రీధర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి , జ్యోతి రెడ్డి మరియు వివిధ కాలనీల అధ్యక్షులు సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# కొండా గెలుపుతోని చేవెళ్ల సమస్యలకు పరిష్కారం - కొండా సంగీతా రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలోని సమస్యలన్నింటికీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుతో పరిష్కారం లభిస్తుందన్నారు ఆయన సతీమణి కొండా సంగీతా రెడ్డి. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ అల్లురా డివైన్ హోమ్స్ లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజాసేవ చేయాలని ఆలోచన కలిగిన గొప్ప నాయకుడని ఆయనను గెలిపించడం ద్వారా నియోజకవర్గంలోని సమస్యలు అన్నిటికి పరిష్కారం లభిస్తుందని అన్నారు. గతంలో ఎంపీగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని ఆమె గుర్తు చేశారు. మరోసారి అభివృద్ధి కొనసాగాలంటే తప్పనిసరిగా పార్లమెంట్లో ఉండాలని సంగీతా రెడ్డి సూచించారు. శేరిలింగంపల్లి లోని ప్రజలు రకాల మౌలిక వసతుల కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంతో భారతదేశం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవడంలో మోదీ విధానాలు ఎంతో ఉపకరించాయని కొండా సంగీతా రెడ్డి చెప్పారు. 2047 నాటికి మన దేశం గా అభివృద్ధి చెందడానికి వికసిత్ భారత్ పేరుతో భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'దానం' గెలుపుకోసం



సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్‌అభ్యర్థిగెలుపు కోసం స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముషీరాబాద్ లో రోడ్‌షోలో పాల్గొన్నారు. అభ్యర్థిదానంతో పాటు మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ఈ రోడ్‌షోలో పాల్గొన్నారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ -ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల్లో బాగంగా ఆదివారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు భారస పార్టీ అభ్యర్థి రాగిడి లక్మారెడ్డి కి మద్దతుగా చంపాపేట డివిజన్ పరిధిలోని సాయిరాం నగర్ కాలనీ పార్కు, మరియు డిఫెన్స్ కాలనీ పార్కు నందు వాకర్స్ సభ్యులను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.నియోజకవర్గ పరిధిలోని అన్ని పార్కులు అభివృద్ధి చేసిన ఘనత తమకే దక్కుతుంది అని తెలిపారు.దేశంలోనే అత్యధిక పార్కులు మన ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్నయని తెలిపారు.అలాగే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకోవాలి అని కోరారు.కావున కారు గుర్తుకు ఓటు వేసి మరింత అభివృద్ధికి పునాదులు వేయాలని కోరారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తరువాత ప్రజా సమస్యలు గాలికి వదిలేయడం జరిగింది అని అన్నారు.ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారు అని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు,మహిళలు,వాకర్స్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమిత్ షా మీటింగ్ కు తరలి వెళ్లిన బిజెపి నేతలు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సికింద్రాబాద్ పరెడ్ గ్రౌండ్ లో నిర్వహించిన అమిత్ షా బహిరంగ సభకు బిజెపి నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్, మహిళా నాయకురాలు వరలక్ష్మిల నేతృత్వంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాధవరం కాంతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు భారతీయ జనతా పార్టీ గెలుపొందుతుందన్నారు. మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి ముస్లిం మైనార్టీలు పూర్తి మద్దతు తెలుపుతున్నారని భారతీయ జనతా పార్టీ గెలుపుతోనే ముస్లిం మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు.

## ఘనంగా సబితాఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 05): జన నేత్రి, ప్రజలే పరమావధిగా, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను తీరుస్తూ ప్రజల మనస్సులో నిలిచిన ప్రజాభిమాన నాయకురాలు మజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆదివారం నగరంలోని సబితారెడ్డి నివాసంలో నాయకులు, కార్యకర్తలు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మండల బీఆర్ఎస్ నాయకులు తాళ్ల కార్తిక్ ప్రత్యేకంగా గీసిన సబితమ్మ చిత్ర పటాన్ని బహుమానంగా అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... అభివృద్ధి దాత, ప్రజలను మనస్సును చూరగొన్న నాయకురాలు సబితమ్మ ఆయురారోగ్యాలతో నిండు ఆయుష్షు కలగాలని భగవంతుని కోరుకున్నట్లు వారు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీనియర్ నాయకులు సామ మహేందర్‌రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, ముఖీం, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

### మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 05) : దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉంటే మానసిక ప్రవాంతత లభిస్తుందని మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్, తలకొండపల్లి జడ్పిటీసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. మద్రిగుంత తండాలో నిర్మిస్తున్న తుల్జా భవాని దేవాలయ స్లాబ్ నిర్మానానికి తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సిమెంట్ అందజేవారు. దేవాలయాల నిర్మాణాలకు ప్రతి ఒక్కరు సహకరించి చేయూత అందించాలని ఆయన కోరారు. అడగగానే గుడి నిర్మానానికి సహకారం అందజేసిన ఉప్పల వెంకటేస్‌కు ఈ సందర్భంగా తండా వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, చందు, గోపి, భరత్, తావుర్య, దావూజ, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ సిఎల్

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 05) : మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ పంచాయతీ ఇస్రా యిపల్లి గ్రామానికి చెందిన ఆయిల్ పెంటయ్య గౌడ్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శనివారం సాయంత్రం మృతి చెందడం జరిగింది. పెంటయ్యగౌడ్ మృతి విషయాన్ని గ్రామ టిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కొరకై కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుదాం... జన సమితి నేత నరసయ్య



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : దేశంలో రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాల్సిన ఆవశ్యకత, అవసరం ఉందని తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అభిప్రాయపడ్డారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నరసయ్య మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగాన్ని మారుస్తామని రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్తున్నా బిజెపికి వ్యతిరేకంగా తెలంగాణ జన సమితి శ్రేణులు పనిచేయాలని సూచించారు. లౌకిక రాజ్యం కోసం సెక్యులర్ పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని సికింద్రాబాద్ లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి దానం నాగేందర్ కు మద్దతుగా తెలంగాణ జన సమితి ప్రచారం చేస్తుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, కోశాధికారి సురేష్ కుమార్, అడిగినట్టే డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్, నగర కార్యదర్శులు పునిరెడ్డి జైపాల్ రెడ్డి, పులిపాటి సుధాకర్ , ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

## కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం

### పట్నం సునీతా మహేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పట్నం సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా జరుగుతున్న ఇంటింటా ప్రచారం కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 06:30 గం.లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట్ 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి సత్య ( నాని ), 11వ డివిజన్ లోని నల్ల పోచమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్నం సునీతా మహేందర్ రెడ్డి మద్దతు తెలుపుతూ నిజాంపేట్ ఎన్. ఎం. సి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ప్రచార కరపత్రాలను అమ్మవారి పాదాల దగ్గర ఉంచి, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కే.ఎస్.ఆర్, నాని లను ఆలయ కమిటీ సభ్యులు, పండితులు శాలువాలతో సత్కరించి, ఆశీర్వదించారు. అనంతరం కే. ఎస్.ఆర్ ఆధ్వర్యంలో నాని సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కే. ఎస్.ఆర్ అభిమానులు 11వ డివిజన్ లోని వీకర్ సెక్షన్ లో ప్రజలతో కలియతిరుగుతూ, బాలాజీ నగర్ మీదుగా కొలన్ తులసీ రెడ్డి పార్క్ వరకు ప్రచార పాదయాత్ర సాగించారు.



మల్కాజ్గిరి ఆనంద్ బాగ్ లోని జైన్ బాలాజీ అపార్ట్మెంట్లో ఈరోజు మల్కాజ్గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శ్రీ ఈటెల రాజేందర్ గారు సందర్శించడం జరిగింది